# రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు

**● డీఆర్‌డీఓ కాళిందిని**

నీలగిరి నవంబర్ 26: ప్రతి పౌరుడికి ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం కల్పించిందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) కాళిందిని అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో చర్లపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం – ఓటు హక్కుపై జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షత ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులు స్వతంత్రంగా ఎదగాలని అన్నారు. అందుకు రా జ్యాంగం అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. కేవలం ఉద్యోగం కోసం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థినులను కోరారు. ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వరరావు అన్నారు. ఓటు విలువను ఇంట్లో అందరికీ వివరించాలని అధ్యాపకురాలు హైమావతి సూచించారు. రాజ్యాంగ రచన చరిత్ర, విశిష్ట లక్షణాలు గురించి వివరించారు. అనంతరం రాజ్యాం గం– ఓటు హక్కు అనే అంశంపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం వారితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు స్వాతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీఓ కాళిందిని

# ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

గట్టుప్పల్, నవంబర్ 26 : బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి అధిక మోజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో పలు బూతులలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలంతా కారు గుర్తుపై ఓట్లు వేసి మద్దతు తెలపాలని కోరారు. జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మండల కన్వీనర్ ఇదెం కైలాసం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, జగన్, అబ్బయ్య, సత్తయ్య, లక్ష్మయ్య, శ్రీను, యాదయ్య, రమేశ్, వెంకటేశ్, శ్రీను ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని కొట్టాలలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కృష్ణసాగర్, నాయకులు కలెట్ల సైదులు, నేర్లకంటి శంకరయ్య, శంకర్, అంజయ్య, బుర్ర లక్ష్మీపతి, కొలుగూరి ధనంజయ, అచ్చిని సత్తయ్య, బుర్ర వెంకటయ్య పాల్గొన్నారు.


మర్రిగూడ : కొట్టాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గట్టుప్పల్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 26 : ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని మునుగోడు నకిరేకల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎన్ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. పారదర్శకంగా ఓటింగ్ జరిగేలా చూసుకోవాలని అధికారులకు ఓటర్లు కూడా సహకరించాలన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ బాలసుబ్రహ్మణ్యం

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

నందికొండ, నవంబర్ 26: హిల్‌కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిన్ని, వాసు, రమణ, కృష్ణ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి నాగార్జున, కోశాధికార్లు ప్రకాశ్, వినోద్, స్వాములు తదితరులు పాల్గొన్నారు


వట్టికోడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ


## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ**

గుర్రంపోడ్, నవంబర్ 26: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి ఇంటింకి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో నోముల భగత్ కారు గుర్తుపై ఓటేసి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ కేసాని యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కేసాని వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ వజ్రాబీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్‌కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

హాలియా: ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌కు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం ఆయన ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బహుజన రాజ్యం రావాలంటే, ప్రతి బీసీ బిడ్డను గెలిపించుకోవాల్సిన బాధ్యత బహుజనులందరిపై ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, జిల్లా కార్యదర్శి నల్ల కిర్తి శ్రీనివాస్, యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేశ్ యాదవ్,రాష్ట్ర సలహాదారుడు బెల్లి నాగరాజు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా నాయకులు బొల్లం రవి, పగడాల సైదులు, కిలారి కృష్ణ, పగిళ్ల కృష్ణ, నూనె ఉపేందర్, పిల్లి వెంకట్, కోటేశ్, ముత్తయ్య, బంగారి, వెంకన్న తదితరులున్నారు


హాలియాలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

# సంక్షేమ పథకాలు గెలుపునకు సోపానాలు


కుంకుడుచెట్టుతండాలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**● బీఆర్ఎస్ నాయకులు**

త్రిపురారం, నవంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు సోపానాలు అని త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని త్రిపురారం, పెద్దదేవులపల్లి, వస్రాంతండా, రాగడప, నీలాయగూడెం, సత్యనారాయణపురం, బాబుసాయిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుంకుడుచెట్టు తండాలో వృద్ధులకు, దివ్యాంగులకు ఓటు ఎలా వేయా లో కార్యకర్తలు వివరించారు. కోటేష్‌యాదవ్, వెంకన్నయాదవ్, బాలునాయక్, నవీన్‌రెడ్డి, వెంకటాచారి, బాలాజీనాయక్, దీప్లానాయక్, రాగ్యానాయక్, భాస్కర్‌నాయక్,శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్‌ను గెలిపించాలి

తిరుమలగిరి(సాగర్): బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నాగయ్య, వెంకట్‌రెడ్డి, నాసర్‌రెడ్డి, అంజిరెడ్డి, నాసర్‌రెడ్డి, సైదులు, షేక్ సైదులు, ఆంజనేయులు, రామాంజిరెడ్డి, వెంకన్న, రవి, శ్రీను, శివారెడ్డి, కోటిరెడ్డి, రామాంజి, వీరారెడ్డి, వాసుచారి, వరప్రసాద్, నాగయ్య, కొండలు, కోటేష్, లక్ష్మయ్య, సైదులు, సైదిరెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

## రెండున్నరేండ్లలోనే అభివృద్ధి

నందికొండ : రెండున్నరేండ్లలోనే ఎమ్మెల్యే భగత్‌కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని నందికొండ న్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్న అనుషాశరత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నందికొండ పైలాన్, హిల్‌కాలనీలోని కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులతో ప్రచారం నిర్వహించారు. 1వ వార్డులో మంగ్తానాయక్, 3వ వార్డులో నాగశిరీషమోహన్‌నాయక్, 4వ వార్డులో వైస్‌చైర్మన్ బిన్ని, 5వ వార్డులో రమేష్‌జీ, 7వ వార్డులో ఇందిరాగౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. పలు వార్డుల్లో వార్డులలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, వార్డు అధ్యక్షులు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కృష్ణ, గుజ్జుల కొండలు, హైమావతి, సైదులు, శాంతకుమారి, శేఖరాచారి, మన్సూరు, చంద్రమౌళి, అమ్మోరయ్య, నవాబ్, శ్రీను, కోదండం పాల్గొన్నారు.


తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పైలాన్‌కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


గుడితండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు